**జిల్లా విద్యాశాఖాధికారి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారి కార్యవర్తనములు**

**ప్రస్తుతం: శ్రీమతి.సి.వి.రేణుక, ఎం.ఎస్సీ., బి. యిడి.,**

ఆర్.సి.నెం. 7882/ఏ1/2019. తేది. 16.11.2019.

విషయము:- పాఠశాల విద్య – అమ్మఒడి – గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వారు ప్రవేశపెట్టిన నవరత్నాలు లో భాగంగా **జగనన్న అమ్మఒడి** పథకము ద్వారా విద్యార్ధుల తల్లిలకు ఆర్థిక సహాయమును అందజేయుటకు సంబంధించిన సూచనలను జారీ చేయుట గురించి.

సూచిక:-1. G.O.Ms.No.79 School Education (PROG-II) Department, dated: 04.11.2019.

2. ది. 16.11.2019 న వీడియో సమావేశములో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్య వారిచే మౌఖిక ఆదేశములు.

& & &

పై 1 వ సూచిక నందు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వారు ప్రవేశపెట్టిన "**నవరత్నాలు**" లో భాగంగా **జగనన్న అమ్మఒడి** పథకము ద్వారా ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రభుత్వంచే గుర్తింపు పొందిన పాఠశాలలలో చదువుచూ ఆర్థికముగా వెనుకబడిన విద్యార్ధుల తల్లులకు ప్రతి ఏటా రూ. 15,000/- లు చొప్పున ఆర్థిక సహాయము చేయబడునని ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

**ఇందుకు సంబంధించిన అర్హతలను ఈ దిగువన తెలియజేయడమైనది.**

1. కుటుంబములో 1 నుండి 12 వ తరగతి చదువుచున్న విద్యార్ధుల సంఖ్యతో సంబంధం లేకుండా విద్యార్ధుల తల్లులకు సంవత్సరమునకు రూ. 15,000/- లు చొప్పున ఆర్థిక సహాయము ఈ పథకము ద్వారా లభిస్తుంది.
2. ఆ కుటుంబానికి ప్రభుత్వం వారు జారీ చేసిన తెల్ల రేషన్ కార్డు ఉండాలి.
3. లబ్ధిదారురాలు (తల్లికి) చెల్లుబాటు అయ్యే ఆధార్ కార్డు ఉండాలి.
4. 1 నుండి 12 వ తరగతి చదువుచున్న విద్యార్ధుల ఆధార్ కార్డు వివరాలు అందుబాటులో ఉంచాలి. లబ్ధిదారుని యొక్క అనుమతి మేరకే ఆధార్ కార్డు వివరములను పొందవలెను.
5. విద్యార్థి యొక్క తల్లి మరణించినా లేక లేకపోయిన విద్యార్థి సంరక్షకునికి రూ.15,000/-లు చెల్లించబడతాయి.
6. రేషన్ కార్డులోని సమాచారాన్ని 6 దశలలో పరిశీలించి ధృవీకరిస్తారు.
7. స్వచ్ఛంద సంస్థల ద్వారా పాఠశాలలో ప్రవేశం పొందిన అనాధుల/ వీధి పిల్లలకు ఈ ప్రయోజనాన్ని సంబంధిత శాఖలతో సంప్రదించి అమలుచేస్తారు.
8. విద్యార్ధులు కనీసం 75% హాజరును కలిగి యుండాలి. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఈ నిబంధన వర్తించదు.
9. పిల్లలు తమ చదువును మధ్యలో నిలిపివేస్తే, ఆ విద్యా సంవత్సరానికి వారు ఈ పథకానికి అనర్హులు. ఆర్థిక సాయాన్ని తిరిగి అందుకోవాలంటే పాఠశాలలకు పిల్లలు తిరిగి హాజరు కావాలి.
10. సమన్వయంతో కూడిన వ్యవస్థ ద్వారా విద్యార్ధులను మరియు లబ్ధిదారులను గుర్తిస్తారు.
11. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పబ్లిక్ రంగ సంస్థల ఉద్యోగులు, పెన్షన్లు అందుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రిటైర్డ్ ఉద్యోగులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ఈ పథకానికి అర్హులు కారు.

పై 2 వ సూచిక ద్వారా ఉప విద్యాశాఖాధికారులకు మరియు మండల విద్యాశాఖాధికారులకు వారి పరిధిలో గల పాఠశాలలలోని అర్హత కలిగిన విద్యార్ధుల యొక్క లబ్ధిదారులను గుర్తింపు చేయుటకు ఈ క్రింది సూచనలు పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయవలసినదిగా ఆదేశించడమైనది.

1. ఈ పథకము ద్వారా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి గుర్తించుటలో ప్రధానోపాధ్యాయుల వారిదే పూర్తి భాద్యత.
2. అనర్హులను లబ్ధిదారునిగా గుర్తించినచో సదరు ప్రధానోపాధ్యాయుల వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొనబడును
3. ది. 17.11.2019 నుండి ది. 19.11.2019 వరకు పాఠశాలలో చదువుచున్న విద్యార్థుల యొక్క చైల్డ్ ఇన్ఫో డేటాను పరిశీలించుకొని అప్ డేట్ చేసుకొనవలెను. ది. 19.11.2019 నాటికి చైల్డ్ ఇన్ఫో డేటా లో ఉన్న లబ్ధిదారులకు మాత్రమే ఈ పథకము వర్తిస్తుంది.
4. డిసెంబరు 31 నాటికి ఏ విద్యార్ధికైనా 75% హాజరు సరిపోనట్లైతే ముందస్తుగా తల్లితండ్రులకు తెలియజేసి విద్యార్థులు సక్రమముగా హాజరయ్యేలా చూడవలసినదిగా ఆదేశించడమైనది.
5. పాఠశాల నుండి టి.సి. పొందిన విద్యార్థుల యొక్క డేటాను ది. 18.11.2019 లోపుగా చైల్డ్ ఇన్ఫో డేటా నుండి డ్రాప్ బాక్స్ లోకి పంపవలెను. ఏ విధమైన కారణముల చేతనైనా డ్రాప్ బాక్స్ లోకి పంపనిచో సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై శాఖాపరమైన చర్యలు తీసుకొనబడును.
6. ప్రైవేట్ పాఠశాల నుండి టి.సి. పొందిన విద్యార్థుల యొక్క డేటాను ది. 18.11.2019 లోపుగా చైల్డ్ ఇన్ఫో డేటా నుండి డ్రాప్ బాక్స్ లోకి పంపవలెను. ఫీజు బకాయి లేదా ఏ విధమైన కారణముల చేతనైనా డ్రాప్ బాక్స్ లోకి పంపనిచో ఏ విధమైన ముందస్తు నోటీసు ఇవ్వకుండా సదరు పాఠశాల గుర్తింపును రద్దు చేయబడును.
7. సదరు పథకాన్ని అమలు చేయుట కొరకు ప్రధానోపాధ్యాయుల వారు వారి పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు మరియు పేరెంట్స్ కమిటీ సభ్యుల సహాయ సహకారాలు పొందవలయును.
8. ది. 19.11.2019 నాటికి అప్ డేట్ అయిన లిస్ట్ ను తదుపరి పరిశీలనార్థం ఏ.పి.సి.ఎఫ్.ఎస్.ఎస్. సంస్థకు డేటాను అందజేయటం జరుగును.

కావున, పై సూచనలను మీ పరిధిలో గల అన్ని యజమాన్యాల ప్రధానోపాధ్యాయుల అందరికీ తెలియజేసి వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా తెలియజేస్తూ తగిన అక్విటెన్స్ ను ఈ కార్యాలయానికి విధిగా పంపవలసినదిగా ఆదేశించడమైనది.

సి.వి. రేణుక
16/11/19
జిల్లా విద్యాశాఖాధికారి,
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.

వరకు:

జిల్లాలోని అందరు ఉప విద్యాశాఖాధికారులు మరియు మండల విద్యాశాఖాధికారులు.